


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

సోమవారం 13 జనవరి 2025 4 పేజీలు




# నేడే భోగి పండుగ

- ఇంటింటా సంక్రాంతి పిండి వంటలు
- గాలిపటాలు, ఎగరవేస్తూ కేరింతలు కొడుతున్న యువకులు, పిల్లలు

**సూర్య ఎల్లారెడ్డి**





తెలంగాణ ప్రాంతంలో సంక్రాంతి పండుగ వేడుకలు జరుపుకోవ డానికి ప్రజలు సిద్ధమవుతుండగా మహిళలు పండగ సందర్భంగా పిండి వంటలు సిద్ధం చేస్తున్నారు .ఇంకో వైపు యువకులు, పిల్లలు, బంగ్లాలపై , స్లాబ్ ల పై, మెడల పై, గాలిపటాలు ఎగురవేస్తూ వేస్తూ కేరింతల కొడుతున్నారు. గాలిపటాలు, ( పతంగులు) పట్టణ ప్రాంతాల్లోనూ పల్లె ప్రాంతాల్లో నూ ఆనందంగా జరుపుకుంటు న్నారు. నేడు భోగి సందర్భంగా మహిళలు యువతులు ఉదయాన్నే స్నానాలు ఆచరించి వాకిళ్లలో గొబ్బెమ్మలు పెట్టి రంగురంగులతో ముగ్గులు వేయడానికి మార్కెట్లోకి వెళ్లి రంగులు కొనుక్కొని సిద్ధంగా ఉన్నారు.

2లో

# సీఎం రేవంత్ రెడ్డి మూలాలు ఆర్ఎస్ఎస్‌లో

- అందుకే మైనారిటీల పట్ల ముఖ్యమంత్రి వివక్ష చూపుతున్నట్లున్నారు
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అనేక మతకల్లోలాలు జరిగాయి
- మైనారిటీ డిక్లరేషన్ ఏమైంది ?
- నిజామాబాద్ జిల్లా పర్యటనలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

మైనారిటీల పట్ల కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా తప్పుబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూలాలు ఆర్ఎస్ఎస్ లో ఉన్నాయని ఎండగట్టారు. అందుకే మైనారిటీల పట్ల ముఖ్యమంత్రి వివక్ష చూపిస్తున్నట్లున్నారన్న అనుమానం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మైనారిటీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం శీతకన్ను వేసిందని, నమ్మి ఓట్లేసిన వారి నమ్మకాన్ని వమ్ము చేస్తున్నదని మండిపడ్డారు. ఆదివారం నాడు ఎమ్మెల్సీ



కవిత నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా నిజామాబాద్ లో జరగనున్న తబ్లిఖీ జమాత్ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలి ంచారు. ఈ సంద ర్భంగా ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత



మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో ఒక్క మతకల్లోలం కూడా జరగలేదని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అనేక మతకల్లో లాలు జరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. మతకల్లో లాలను నిరోధించడానికి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు

(మిగతా 2లో)

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి

- నివాళులు అర్పించిన కామారెడ్డి ఎమ్మెల్యే

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

స్వామి వివేకానంద జయంతి (జాతీయ యువజన దినోత్సవం) సందర్భంగా బీజేపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం ముందు ఉన్న వివేకానంద విగ్రహానికి కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ., స్వామి వివేకానంద భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయము చేశారని, రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశారని అన్నారు. నేటి యువత వివేకానంద ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, ఆయన చూపిన బాటలో నడిచి ఆయన సూక్తులను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. నరేంద్ర మోదీ గారు ప్రధాని అయ్యాక వివేకానంద జయంతి రోజున జాతీయ యువజన దినోత్సవం గా నిర్వహించుకుంటున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు భరత్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీకాంత్, కౌన్సిలర్ నరేందర్, నాయకులు సంతోష్ రెడ్డి, వేణు, రాజు, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.



## పిట్లం ఎస్బిఐ ఏటీఎంలో
# భారీగా నగదు చోరీ

- వరుస ఘటనలు చోటు చేసుకుంటున్నా పోలీసులకు చిక్కని దొంగల ముఠా...

**సూర్య, పిట్లం**



కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో రాత్రి మూడు గంటల సమయంలో దొంగలు భారీ చోరీ నిర్వహించారు. పోలీసులు, స్థానికుల కథనం మేరకు పిట్లం మండల పరిషత్ కార్యాలయం ముందు గల ఎస్బీఐ ఏటీఎంలో గ్యాస్ కట్టర్లతో ఏటీఎంను కట్ చేసి చోరికి పాల్పడ్డట్టు తెలిపారు. సినిమా తరహాలో కారులో వచ్చిన (మిగతా 2లో)

## కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలు
# దేశానికే ఆదర్శం

- కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి..

**సూర్య కామారెడ్డి**

2లో



# నేడే భోగి పండుగ

**సూర్య ఎల్లారెడ్డి**

వాకిళ్ల ను పెండతో కల్లాపి జల్లి రంగురంగుల ముగ్గులు వేస్తుంటారు, తెలంగాణ సాంప్రదాయ పిండి పంటలైన సకినాలు, అర్శలు గారెలు చేగోడీలు సిద్ధం చేయడంలో మహిళలు బిజీబిజీగా ఉన్నారు. తెలంగాణ ప్రాంతంలో మార్గశిర మాసంలో ఎవరి ఇంటికి వెళ్లిన మొదట వారికి తినడానికి పెట్టేది, చేగోడీలు, సకినాలే అంటే అతిశయోక్తి కాదు. సకినాలు అంటే తెలంగాణ ప్రాంత ప్రజలకు అంత అవినాభావ సంబంధం ఉంటుంది. పంటలు చేతికొచ్చి ప్రతి ఇంట్లో ధాన్య రాసులు విరివిగా ఉంటాయి. ప్రజలకు ఇష్టమైన సకినాలను బియ్యపు పిండితో తయారుచే స్తారు. మొదట బియ్యాన్ని కడిగి నానబెట్టి ఒక గుడ్డపై ఆరబోస్తారు. ఆరిన తర్వాత బియ్యాన్ని మెత్తగా పట్టించి నువ్వులు, ఓమ, జిలకర కలిపి సకినాలు చేస్తారు వాటిని నూనెలో కాల్చిన తర్వాత అందరూ ఇష్టంగా తింటారు. సకినాలను కొంతమంది చకినాలని చక్రాలని పిలుస్తుంటారు. వచ్చిమిర్చి తో చేసిన కారంతో కానీ టమాటా చట్నీతో కానీ తింటారు. సకినాలు చేయడానికి ఇరుగుపొరుగు వారి సహాయాన్ని తీసుకుంటారు. సంక్రాంతి పండుగకు ప్రత్యేకంగా వీటితోపాటు అరిసెలు, గారెలు, చేకోడీలు మురుకులు చేస్తారు ఎన్ని పిండి వంటకాలు ఉన్నా సకినాలదే ప్రత్యేకమని చెప్పవచ్చు. సకినాలు పిండి వంటలుగా మాత్రమే కాకుండా తెలంగాణ సాంప్రదాయానికి గుర్తులుగా ఉంటాయి..

## కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలు దేశానికే ఆదర్శం

**- 18 సంవత్సరాల నుండి రక్తదానంలో సేవలు చేయడం అభినందనీయం**

**- కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి**

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లాలో రక్తదాతల సమూహ సేవలు అభినందనీయమని 18 సంవత్సరాల నుండి జిల్లాకు సేవ చేస్తున్న ఇంత గొప్ప సేవా కార్యక్రమం చేయడం అభినందనీయమని చైర్ పర్సన్ గడ్డం హిందూ ప్రియ కొనియాడారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహ 18 వ సంవత్సర వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007వ సంవత్సరంలో ఏర్పాటు చేయడం జరిగిందని 17 సంవత్సరాల నుండి 25 యూనిట్లరక్తాన్ని,తలసేమియా చిన్నారుల కోసం 4500 ల యూనిట్ల రక్తాన్ని,కరోనా వ్యాధి సమయంలో 100 యూనిట్ల ప్లాస్మాను,250 కి పైగా రక్తదాన శిబిరాలను,ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తున్నామని అన్నారు.




ఈ కార్యక్రమానికి సహకారాన్ని అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డికి రక్తదాతలందరి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్త కొరత లేని సమాజాన్ని తయారు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలు దేశానికి ఆదర్శమని ఇంతమంది రక్తదాతలు ఉండడం కామారెడ్డికే గర్వకారణం అని అన్నారు అత్యధిక సార్లు రక్తదానం చేసిన రక్తదాతలకు పాత్రికేయ మిత్రులకు పురస్కారాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద ,సిఎంఎస్ గ్రూప్ ఆఫ్ ఫైమ్స్ చైర్మన్ చిలువేరి మారుతి మాట్లాడుతూ కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలు అభినందనీ యమని, రక్తదానానికి ముందుకు వస్తున్న రక్తదాతలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని అన్నారు భవిష్యత్తులో రక్తదాన శిబిరాలను నిర్వహణకు కృషి చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కే విద్యాసంస్థల చైర్మన్ జైపాల్ రెడ్డి, శ్లోక పాఠశాల కరస్పాండెంట్ జాలిగామ శ్రీకాంత్,కామారెడ్డి రక్తదాతల సమూహ సభ్యులు డాక్టర్ వేదప్రకాష్,గంప ప్రసాద్ జమీల్ హైమద్,ఎర్రం చంద్రశేఖర్ వెంకటరమణ,సాయి,అంజల్ రెడ్డి,సుధాకర్,నరేందర్ గౌడ్, రోశయ్య లు పాల్గొనడం జరిగింది.

## యువత వివేకానంద ఆశయ సాధనకు కృషి చేయాలి

**సూర్య- బిక్కనూర్**



నేటి యువత స్వామి వివేకానంద ఆశయ సాధనకు కృషి చేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు .ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండలంలోని రామేశ్వర్ పల్లిలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి,మాజీ డిసిసిబి చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి,విడిసి ఉపాధ్యక్షుడు ఏలేటి రమేష్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ మోహన్ రెడ్డి,గ్రామ అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షుడు తక్కల నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గొల్లపల్లి వినోద్ గౌడ్,సభ్యులు వెంకటరెడ్డి,మద్ది కృష్ణారెడ్డి, మనోహర్ రెడ్డి,కొండల్ రెడ్డి, శశి తదితరులు ఉన్నారు

**బిజెపి ఆధ్వర్యంలో.......**

మండల కేంద్రంలో మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్,ప్రధాన కార్యదర్శి అత్తిలి తిరుమలేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరి గౌడ్,రెడ్డిగారి రమేష్ రెడ్డి,బసవ రెడ్డి,మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మాలే లక్ష్మి, కిసాన్ మోర్చా జైపాల్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు అరిగే నర్సింలు,ఓబిసి మోర్చ అధ్యక్షుడు శంకర్,నరేందర్, విలాస్,మీసాల ప్రవీణ్ గౌడ్,సుజిత్, స్వామి, నగేష్ రాజు,స్వామి బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**జంగంపల్లి గ్రామంలో....**

మండలంలోని జంగంపల్లిలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు, యువజన సంఘ నాయకులు వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు నర్సింలు యాదవ్,బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## గౌడ్స్ కాలనీ లో ఘనంగా నిర్వహించిన ముగ్గులపోటీలు

**సూర్య, బోధన్**

ఆదివారం రోజు బోధన్ రాకాసిపేట్ లోని గౌడ్స్ కాలనీ లో సంక్రాంతి పండగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను గౌడ్స్ కాలనీ సభ్యులు మరియు బజరంగ్దల్ గణేష్ మండలి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ తాజా మాజీ గవర్నర్ లయన్ వేమూరి లక్ష్మి హాజరు కావడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో 48 మంది ముగ్గులపోటీలో పాలుగొనడం జరిగింది. ఇందులో పాలుగొని ప్రతిభ కనబరిచిన మొదటి ధృతీయ తృతీయ గెలిచినవారికి బహుమతులు మరియు పోటీలో పాలుగొన్నవారికి కూడా బహుమతులు ఇవ్వడం జరిగింది ముఖ్య అతిథిగా పాలుగొన్న లయన్ వేమూరి లక్ష్మి కూడా గెలుపొందిన వారికి వారి పక్షాన సహాయాన్ని బహుమతి రూపంలో అందించారు ఇందులో కాలనీ మరియు చుట్టుపక్కల కాలినీ వాసులు దాదాపు 200మంది పాలుగొన్నారు కాలనీ వాసులు మాట్లాడుతూ ఎంతో ఘనంగా నిర్వహించిన గణేష్ మండలి ఉత్సవ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఇంకా ఈయొక్క కార్యక్రమంలో గణేష్ మండలి ఉత్సవ కమిటీ సభ్యులు, గౌడ్స్ కాలనీ కమిటీసభ్యులు శ్యాంసుందర్ రాజేశ్వర్ తులసి ప్రశాంత్ శ్రీనివాస్ గౌడ్ ఏ శాల గంగాధర్ శివాలయం మా రాజు బర్ల పద్మ నాగన్న చంద్ర కిరణ్ మారుతి గంగాధర్ పాండు గంగాధర్ పటేల్ రేణుక సునీత సావిత్రి లక్ష్మి అనిత తదితరులు పాల్గొన్నారు.




## సీఎం రేవంత్ రెడ్డి మూలాలు ఆర్ఎస్ఎస్‌లో

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోవడం లేదని నిలదీశారు. గంగాజమునా తెహజీబ్ లా ఉన్న తెలంగాణలో చిచ్చుపెడుతున్నారని ధ్వజమెత్తారు. మైనారిటీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని విమర్శించారు. మైనారిటీ డిక్లరేషన్ అమలు ఏమైందని అడిగారు. మైనారిటీ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గాంధీల కుటుంబాన్ని చూసి మైనారిటీలు కాంగ్రెస్ కు ఓట్లు వేశారని, కానీ ఇప్పుడు మైనారిటీల నమ్మకాన్ని వమ్ము చేస్తున్నారని విరుచుకుపడ్డారు. మైనారిటీలకు కేటాయించిన బడ్జెట్ లో కనీసం 25 శాతం కూడా ఖర్చు చేయలేదని, 3000 వేల కోట్లు కేటాయించి కేవలం 700 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఎత్తిచూపారు. షాదీ ముబారక్ కింద రూ. 1.6 లక్షలతో పాటు తులం బంగారం ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఎగ్గొట్టారని చెప్పారు.

నిజామాబాద్ లో తబ్లిఖీ జమాత్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశామని గుర్తు చేశారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రభుత్వం సలహాదారు షబ్బీర్ అలీ నిజామాబాద్ కు ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని విమర్శించారు.

## పిట్లం ఎస్బిఐ ఏటీఎంలో భారీగా నగదు చోరీ

(మొదటి పేజీ తరువాయి)

దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. ఎటిఎం లో నుండి 17 లక్షల 79,100/- రూపాయలు దొంగలించినట్లు వెల్లడించారు. కామారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ చైతన్యరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. సీసీ టీవీ ఫుటేజ్ల ఆధారంగా చోరికి పాల్పడిన వారిని త్వరలోనే పట్టుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ, సత్యనారాయణ గౌడ్, రూరల్ సీఐ రాజశేఖర్, పిట్లం ఎస్సై రాజు, నిజంసాగర్ శివకుమార్, వివిధ మండలాల పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు.

**సూర్య మోర్తాడ్**



భారతదేశాన్ని జాగృతం చేయడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండ్ దేశాల్లో యోగ వేదాంత శాస్త్రంలోనూ తన ఉపన్యాసము ల ద్వారా పరిచయం చేసిన మహానీయులు స్వామి వివేకానంద అని చైతన్య సమితి సభ్యులు కొనియాడారు. మండల కేంద్రంలోని తక్కురివాడలో గల స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో చైతన్య సమితి సభ్యులు మాట్లాడారు. భారత యువతలో చైతన్యాన్ని రగిలించి, సనాతన ధర్మాన్ని విశ్వ వ్యాప్తం చేసి, దేశ ఔన్నత్యాన్ని చాటిన ఏకైక వ్యక్తి శ్రీ స్వామి వివేకానంద అని అన్నారు. పాశ్చాత్య దేశాలలోకి అడుగుపెట్టిన మొదటి హిందూ సన్యాసి ఇయనేనని తెలిపారు. స్వామి వివేకానంద చేసిన సేవలకు గుర్తింపుగా 1984లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని “జాతీయ యువజన దినోత్సవం “ గా ప్రకటించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో శ్రీనివాస్, సాగర్, సంపత్, నంబూల గిరి, వినీత్, ఒల్లెం సంతోష్, నూతికట్టు అశోక్, శ్రీనివాస్, నరసింహ స్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ పనులు ప్రారంభం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని మత్తడి కిందిపల్లి కాలనీలో,కొర్పోల్ గ్రామాల్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశానుసారం మత్తడి కింది కాలనిలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 10 లక్షల రూపాయల వ్యయంతో కొర్పోల్ గ్రామంలో 5 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు,టిపిసిసి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయొద్దిన్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్,లింగంపేట్ టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు సుప్పాల రాజు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వంజరి ఎల్లయ్య, దూరిశెట్టి అశోక్, ఏదుల్,కొర్పోల్ గ్రామ అధ్యక్షుడు రాములు, సాయిలు, ఏగొండ,లింగం,సంగమేశ్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# జీవధాన్ పాఠశాల లో ముగ్గుల పోటీల సందడి..!

## - ప్రత్యేక అతిథులుగా డీఎస్పీ శ్రీనివాస్లు ,మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్

## - ముగ్గుల పోటీల కార్యక్రమం ను పర్యవేక్షించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా

**సూర్య ఎల్లారెడ్డి**

సంక్రాంతి ముగ్గుల పోటీలు సాంప్రదాయానికి ప్రతీకలు అని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా తల్లిదండ్రుల జ్ఞాపకార్థంతో మండలంలోని జీవదాన్ హైస్కూల్లో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ. తెలుగుదనం ఉట్టిపడేలా సాంప్రదాయాలను గౌరవిస్తూ అందమైన ముగ్గులు వేసి వాటిని రంగులతో అలంకరించారన్నారు తెలుగు సంస్కృతిని ఉట్టిపడేలా భోగి మంటలు, గొబ్బెమ్మలు, హరిదాసు, పలు అందమైన చిత్రాల వంటి రంగవల్లులు ను తీర్చిదిద్దారన్నారు. మహిళలు, విద్యార్థినీలు ఆకర్షణీయంగా సందేశాత్మకమైన ముగ్గులు వేసి తమ ప్రత్యేకతను చాటుకున్నారన్నారు.కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కురుమ సాయిబాబా తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తో ఈ ముగ్గుల పోటీలు నిర్వహించడం సంతోష



కరంగా ఉందని కొనియాడారు. అనం తరం మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మాట్లాడుతూ. ఈ ముగ్గుల పోటీలకు ,ఎల్లారెడ్డి పట్టణంతో పాటు వివిధ గ్రామాల నుంచి మహిళలు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆకర్షణీయమైన ముగ్గులు వేసి సాంస్కృతి, సాంప్రదాయాలను పాటిస్తూ ముగ్గుల పట్ల మక్కువ చూపుతున్న మహిళలకు అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థంతో ముగ్గుల పోటీలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా మహిళలకు ఉత్సాహపరిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి సహకారాన్ని అందించడం గొప్ప విషయం అని కొనియాడారు. ఈ పోటీలో మొదటి బహుమతి నవనీత, రెండవ బహుమతి మౌనిక, మూడవ బహుమతి అక్షయ, నాలుగవ బహుమతి స్వప్న, ఐదవ బహుమతి మౌనికలను బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య విచ్చేసినటువంటి ప్రముఖులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత, మున్సిపల్ కౌన్సిలర్ నీలకంఠం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వాసవి గౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అరుణ, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సొసైటీ డైరెక్టర్ నాగం గోపికృష్ణ, డైరెక్టర్లు సుఖేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాం రెడ్డి, నాగేష్, నాయకులు విద్యాసాగర్, గోవింద్, అడవి లింగాల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పోలీస్ నాగరాజు, నాగం శ్రీనివాస్, సిద్ధు,గణేష్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

**సూర్య రెంజల్**



మండలంలోని దూపల్లి లో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం గ్రామంలోని వివేకానంద స్వామి విగ్రహానికి సుందరంగా ముస్తాబు చేసి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. యువతకు మార్గ నిర్దేశం చేసిన మహనీయుడు ఆశయ సాధనలో, యువత నడవాలని మీ కోసం మేము సేవా సంస్థ వ్యవస్థాపకులు రఘుపతి లక్ష్మణ్ అన్నారు. స్వామి వివేకానంద 162 వ జయంతిని పురస్కరించుకొని గ్రామంలోని యువతకు క్రీడా పోటీలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మధు యాష్కి కి స్వాగతం పలికిన నవీన్ గౌడ్

**సూర్య నిజామాబాద్ రూరల్**



ఇందల్వాయి టోల్గేట్ వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మాజీ పార్లమెంట్ మెంబర్ మధు యాష్కి కి గౌడ్ నీ ఇందల్వాయి టోల్గేట్ వద్ద స్వాగతం పలికిన ఇందల్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెత్కూరి నవీన్ గౌడ్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో : ఇందల్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెత్కూరి నవీన్ గౌడ్ దయాకర్ గౌడ్, గన్నారం, ఇందల్వాయి తండా, బద్దం రెడ్డి, వసంతరావు, ఉప సర్పంచ్ బైరయ్య, గంగ నరసయ్య, వెంగల్, జగన్, సురేందర్, తోట భూమన్న, శీలం రఘుపతి, సీతారాం నాయక్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నియామకం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ఎన్ నాయక్ వాడి అపర్ణ శ్రీనివాస్ రావు పాటిల్ ను నియమించారు. తనపై నమ్మకంతో తన నియామకానికి కృషిచేసిన టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబ కి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు కి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, నిజామాబాద్ , జగిత్యాల్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బాయ్, నగర అండ్ నుడా చైర్మన్ అధ్యక్షులు కేశవేణు, జిల్లా ముఖ్య నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎలాంటి ఆదేశాలు ఇచ్చిన సక్రమంగా నిర్వర్తిస్తానని అలాగే జిల్లాలో మహిళా కాంగ్రెస్ ని పటిష్టపరిచే విధంగా కృషి చేస్తూ నడుచుకుంటానని ఈ సందర్భంగా అపర్ణ తెలియజేశారు.

## రెండు ఇసుక టిప్పర్ల పట్టివేత

**సూర్య రెంజల్ :**

అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక టిప్పర్లను పట్టుకున్నట్లు ఎస్సై సాయన్న తెలిపారు. మండలంలోని మొగిలి పుర నుండి అక్రమంగా ఎటువంటి అనుమతులు లేని ఇసుక టిప్పర్ ను, కోప్పర్గ నుండి నీలా మీదుగా వస్తున్న ఇసుక టిప్పర్ కు ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారని సమాచారం మేరకు తనిఖీ చేయక ఎటువంటి అనుమతులు లేకపోవడంతో రెండు ఇసుక టిప్పర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించినట్లు తెలిపారు. తగు చర్యల మేరకు తాహసిల్దార్ కు అప్పగించనున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## లింగంపేటలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు .ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి దేశానికి చేసిన సేవలను కొనియా దారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గరుడే రవీందర్ రావ్ మాట్లాడుతూ ఆయన గొప్పతనాన్ని హిందు భావజాలాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహనీయుడని కొనియాదారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ లింగారావ్,జిల్లా కార్యవర్గ సభ్యులు జక్సాని దత్తు రాములు,మండల ప్రధాన కార్యదర్శి రామచందర్, బిజెపి నాయకులు నవీన్,అందాల ఉదేశ్,వంశీ, భీమయ్య, బొల్లారం క్రాంతి,రాజరాం కిరణ్,చిన్న సాయిలు,భాను ప్రసాద్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సంక్షేమ పథకాలు వివరిస్తున్న నాయకులు

**సూర్య నాగిరెడ్డిపేట్**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు 6 గ్యారంటీలో గురించి స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు ఆదేశం సారం మండలంలోని నాగిరెడ్డిపేట్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయగౌడ్, మండల కోఆర్డినేటర్ సభ్యులు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో,రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరలో ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డు,రేషన్ కార్డులో మార్పులు చేర్పులు మరియు రైతు భరోసా నిధులు తదితర అంశాలపై వివరిస్తున్నారు.ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీ పూర్తి చేస్తారన్నారు.రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ మైనారిటీ సెల్ అధ్యక్షులు షకీల్, నాయకులు విజయ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి లో ఘనంగా స్వామి వివేకానందునికి జయంతి...!

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో స్వామి వివేకానందుని 162 వ జయంతి నీ పురస్కరించుకొని వివేకానంద యూత్ సభ్యులు, లింగమయ్య, బహుజన సమాజ్ పార్టీ నేత మర్లు సాయిబాబాలు ఆధ్వర్యంలో ,చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా, జయంతిని నిర్వహించారు. అనంతరం వివేకా నంద యూత్ సభ్యులు లింగమయ్య, మరియు సాయిబాబా లు మాట్లాడుతూ స్వామి వివేకానందుని సూక్తి తెలియజేస్తూ జీవితంలో ధనాన్ని కోల్పోయిన పరవాలేదు కానీ దేశ ఔన్నత్యాన్ని కోల్పోకూడదు అని చాటి చెప్పిన మహానుభావుడని కీర్తించారు, భారతీయ సంస్కృతిని సాంప్రదాయాల ను అమెరికాలో నీ చికాగో నగరంలో సర్వ మానవాళి సమావేశంలో ప్రపంచానికి చాటి చెప్పిన మహానుభావుడు వివేకానందుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ.పట్టణ కమిటీ.అధ్యక్షులు మర్లు సాయి బాబు .మాతృశ్రీ కంప్యూటర్. ఇనిస్టూట్ డైరెక్టర్ సాయిలు. వివేకానంద యూత్ సభ్యులు లింగమయ్య. సాయికుమార్ .చిన్న సాయికుమార్ .పోచయ్య. తదితరులు పాల్గొన్నారు

## ముదిరాజ్ సంఘం కార్యవర్గం ఏర్పాటు

**సూర్య,భీమ్‌గల్**



పట్టణంలోని బోయి గల్లీ ముదిరాజ్ సంఘ భవనంలో ఆదివారం ముదిరాజ్ ఒకటో నంబర్ సంఘం సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముది రాజ్ సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడుగా గున్నాల బాలభగత్. అధ్యక్షుడుగా సున్నపు ఓంకార్. ఉపాధ్యక్షుడిగా మెండే క్రాంతి. క్యాషియర్ గా పొన్నాల హరీష్. సర్వ సమాజ్ సభ్యుడు గా బైండ్ల మహేష్. కోళ్ల కాదు మందుల సతీష్. ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సున్నపు మధు. డిష్ గంగాధర్. పొన్నాల మోహన్. ఆకుల సురేష్. సున్నపు దశరథ్. ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేట ఎస్సైని సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ ఎస్సై సుధాకర్ ను ఆదివారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల నాయకులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.విధి నిర్వహణలో బాధ్యతయుతంగా పనిచేస్తున్న ఎస్ఐని సన్మానించడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నెల్లూరి గంగారం,ధ్యామని భూపతి మాదిగ,బాలయ్య,లెగ్గెల రాజు,మాసాని సాయిలు, సంజీవులు పాల్గొన్నారు.

## రాష్ట్ర క్రికెట్ స్థాయిలో స్థానం సాధించిన మనికంఠ

**సూర్య రాజంపేట**



ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ఆముద మనికంఠ రాష్ట్ర స్థాయి క్రికెట్ ప్రాబబుల్స్లో ఎంపికయ్యాడు. డిసెంబర్ 16 నుండి 26 వరకు జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో నిజా మాబాద్ తరఫున ఆడిన మనికంఠ అద్భుత ప్రదర్శన చేసి సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. మొదటి మ్యాచ్లో 5 వికెట్లు, రెండవ మ్యాచ్లో 3 వికెట్లు తీసి తన సత్తా చాటాడు. రాజంపేట తాజా మాజీ సర్పంచ్ ఆముద సౌమ్య, నాగరాజు కుమారుడైన మనికంఠ తన విజ యానికి కోచ్ రియాజ్ కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ప్రధాన కారణమని పేర్కొన్నాడు. అంతర్జాతీయ స్థాయిలో ఆడడం తన లక్ష్యమని చెప్పారు..

## ప్రమాదవశాత్తు వాగులో పడి ఒకరు మృతి

**సూర్య మోర్తాడ్**



మండలం పరిధిలోని పాలెం గ్రామానికి చెందిన మల్లూరి రాజన్న (49) ఆదివారం కాలకృత్యాలు తీసుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు పెద్ద వాగు నీటిలో మునిగి మృతి చెంది నట్లు ఎస్సై విక్రమ్ తెలి పారు. వెల్కటూర్ గ్రామానికి చెందిన మృతుని చెల్లెలు లింగుబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.